క్లుప్తంగా

పోషకాహార కిట్లు పంపిణీ



క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లు అందజేస్తున్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

అవుకు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ భవనంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధుగ్రస్తులకు మంగళవారం ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పోషకాహార కిట్లు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ క్షయ బాధితులు అధైర్య పడకుండా మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని, దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. డాక్టర్ల సూచనల మేరకు చికిత్స తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్లు వినోద్ కుమార్, నవీన్, పీహెచ్ఎన్ మల్లీశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్లు వేణుగోపాలరాజు, దానమ్మ, టీబీ సూపర్ వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నాగ విజయ్‌కుమార్‌కు చెక్కు అందజేస్తున్న దినేష్‌గౌడ్

డోన్ : పట్టణ పరిధిలోని 14వ వార్డుకు చెందిన కుమ్మరి నాగ విజయ్‌కుమార్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో కౌన్సిలర్ దినేష్‌గౌడ్ అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి కుమ్మరి విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహేంద్రనాయుడు, రంగస్వామి, కొమ్ము రవి, కన్నా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత



నామినీకి నగదు అందజేస్తున్న సర్పంచ్ బాలమద్దిలేటి

కోవెలకుంట్ల: మండలంలోని అమడాల గ్రామానికి చెందిన బాల మద్దయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తించింది. తక్షణ సాయంగా మంగళవారం రూ. 10వేలను నామినీగా ఉన్న మృతుడి భార్య శివమ్మకు అందజేసినట్లు సర్పంచ్ బాలమద్దిలేటి అందజేశారు. మిలిగిన రూ. 4.90 లక్షల మొత్తం నామినీ ఖాతాలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజయపాల్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శంకరయ్య, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబహాన్ పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఆరోగ్య పరీక్షలను పరిశీలిస్తున్న డాక్టర్ కాంతారావు

బనగానపల్లె : ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం) అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. మంగళవారం మండలంలోని అప్పలాపురం ఎంపీపీ పాఠశాలలో టంగుటూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివశంకరుడ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఎల్‌హెచ్‌పీకి సంబంధించిన యాప్‌ను ఆయన తనిఖీ చేసి వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లల్లో రక్తహీనత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

కొలిమిగుండ్ల: పిల్లల చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎస్‌ఐ రమేష్‌రెడ్డి సూచించారు. మంగళవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బాలసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఎస్‌ఐ మాట్లాడారు. ఇటీవల బందార్లపల్లెకు చెందిన ఓ విద్యార్థి నాపరాతి గనిలో ఈతకు వెళ్లి మృతి చెందడం బాధాకరమన్నారు. పిల్లల పట్ల అతిగారాబం పనికిరాదన్నారు. కనీసం నెలకోసారి పాఠశాలలకు వెళ్లి తమ పిల్లలు చదువు విషయంపై ఆరా తీయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ అలవాటైతే సమాజంలో ఎలా నడుచుకోవాలో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గువ్వల వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల సాకారం దిశగా..

- సబ్‌కోర్టు, ఆర్డీఓ, కల్యాణ మండపాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఫోర్త్ కోర్టు నిర్మాణ నమూనా



LAW (L.A & J.HOME (COURTS.B) DEPARTMENT

G.O.Rt.No. 550

Dated: 21-05-2... Read the follo...

1) G.O.Rt. No.2157, Finance (FMU-Home &Courts) Dept., dated: 27.04.2023.
2) From the Register (Administration), High Court of Andhra Pradesh, Lr.ROC No.375/2022-OI(BLDGS),dated 05.05.2023.

ORDER:

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G. SATYA PRABHAKAR RAO
SECRETARY TO GOVERNMENT

To
The Registrar General, High Court of Andhra Pradesh, Amaravathi
The Director of Treasuries and Accounts, 2nd floor, Nidhi Bhavan, IT Park, Mangalagiri

నిధులు మంజూరు చేస్తూ విడుదల చేసిన జీఓ

డోన్: పట్టణ ప్రజల దశాబ్దాల కల సాకారమవబోతోంది. గత ప్రభుత్వాలు చేయలేని పనులకు జగనన్న ప్రభుత్వం చేసి చూపిస్తోంది. నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు సబ్‌కోర్టు కూడా ఏర్పాటుచేయాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు దశాబ్దాలుగా అనేక ఉద్యమాలు నడిపారు. ఇక్కడి నుంచి ఎన్నికైన స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేఈ కృష్ణమూర్తిలు సైతం ఈ రెండు కోరికలను తీర్చలేకపోయారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మంత్రి బుగ్గన కోరిక మేరకు డోన్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడమే గాక సబ్‌కోర్టు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో దశాబ్దాల న్యాయవాదులు, రైతులు, కక్షిదారుల కల నెరవేరినట్లయింది. సబ్‌కోర్టు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి, ఫస్ట్‌క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు, సెకండ్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు(ఫోర్త్ కోర్టు)ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.23.50 కోట్లను మంజూరు చేసింది. వీటి నిర్మాణం కూడా త్వరలోనే చేపట్టనున్నారు. రెవెన్యూ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రస్తుతం వ్యవసాయ పరిశోధన శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. త్వరలోనే పాత రెవెన్యూ క్వార్టర్స్ సమీపంలో ఆర్‌డీఓ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించనున్నారు.

ఎన్నో వ్యయప్రయాసలు తప్పాయి



డోన్‌కు రెవెన్యూ డివిజన్, సబ్ కోర్టు మంజూరు కావడం సంతోషకరం. కర్నూలు కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారులకు, రెవెన్యూ భూవివాదాల మూలంగా కర్నూలు ఆర్‌డీఓ ఆఫీసు చుట్టూ తిరిగే ప్రజలకు ఇకపై ఆర్థిక ఇబ్బందులు ఉండవు. సమయం కూడా వృథా కాదు.

– గిద్దారెడ్డి, రైతు, తిరునాంపల్లె, డోన్ మండలం

సమస్యలకు ఇక్కడే పరిష్కారం



హత్య, అత్యాచార సంఘటనలతో పాటు మరో నాలుగు, ఐదు కేసులలో విచారణకు తప్ప కక్షిదారులు ఎవరూ కర్నూలు కోర్టుకు ఇకపై వెళ్లాల్సిన వసరం లేదు. సబ్‌కోర్టు, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు మూలంగా ఇక్కడి సమస్యలు ఇక్కడే పరిష్కారమవుతాయి.

– శీలం భాస్కర్‌నాయుడు, న్యాయవాది, డోన్

ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ప్రభుత్వం



ప్రజల దశాబ్దాల ఆకాంక్షను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారు.

– రేగటి రాజశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, డోన్

పారదర్శక పాలన



అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తూ పారదర్శక పాలన అందిస్తోంది. భూ వివాదాల్లాంటి అనేక రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది.

– వెంకటరెడ్డి, ఆర్‌డీఓ, డోన్

37 మంది ఉద్యోగాలకు అర్హత



నియామక పత్రాలు అందజేస్తున్న రామసుబ్బారెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 37 మంది వివిధ ఉద్యోగాలకు అర్హత సాధించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నాలుగు బహుళజాతీయ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. 105 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనగా ఆయా కంపెనీల్లో 37 మందికి ఉద్యోగాలు లభించాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి, రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మిదేవి, నాగేశ్వరరెడ్డి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ శాఖ ప్రారంభం

డోన్ టౌన్ : పట్టణంలోని కొత్త బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ఎల్ఐసీ కార్యాలయం ప్రక్కన ఉన్న కందుకూరి కాంప్లెక్స్‌లో మంగళవారం నూతనంగా ఇండియన్ బ్యాంక్ నూతన శాఖను ఆ సంస్థ ఫీల్డ్ జనరల్ మేనేజర్ గణేష్ రామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరిన్న మెరుగైన సేవలు అందించడానికి తమ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, రైతులకు, వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తామని,డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీ అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ జనరల్ మేనేజర్ డీఎస్ మూర్తి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణమోహన్,బ్రాంచి మేనేజర్ సాయికృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణరెడ్డి

కోవెలకుంట్ల: బనగానపల్లె పట్టణంలో బుధవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయ వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించగా ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యత కల్పించారన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, గజ్జెలరెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రను విజయవంతం చేయాలి

అవుకు: బనగానపల్లె పట్టణంలో బుధవారం) జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నేతలు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి వారి ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు రాజకీయ పదవులిచ్చి అండగా నిలిచారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

మార్టిగేజ్ స్థలాలకు రిజిస్ట్రేషన్లు

- ఆందోళనలో బాధితులు

ప్యాపిలి: మండల కేంద్రం ప్యాపిలిలోని నడిమిగేరిలో పలు ఇళ్ల స్థలాలపై మార్టిగేజు అయినప్పటికీ దర్జాగా విక్రయాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక నడిమిగేరిలోని సర్వే నంబర్ 450–1లో పది ప్లాట్లపై (14 సెంట్లు) దుబాయి రఫీ అనే వ్యక్తి 2016లో ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థకు మార్టుగేజ్ చేసి రూ. 25 లక్షలు రుణం తీసుకున్నాడు. అనంతరం ఆ ప్లాట్లలో నిర్మించిన ఇళ్లను రూ. 7.50 లక్షల చొప్పున విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడు. ఇదిలా ఉండగా పట్టణంలో దాదాపు రూ. కోట్లలో అప్పులు చేసిన దుబాయి రఫీ కొద్ది రోజుల క్రితం కుటుంబంతో పాటు పరారయ్యాడు. గత శనివారం కర్నూలు కోర్టు నుంచి వచ్చిన లాయర్ సదరు ఇళ్లపై రూ. 25 లక్షలు రుణం ఉన్నందున తక్షణమే ఆ ఆస్తిని స్వాధీన పర్చాలని కోర్టు ఆదేశాలు ఉన్నట్లు తెలిపాడు. వారం రోజుల్లో ఇళ్ల ఖాళీ చేయకపోతే చట్టప్రకారం స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని లాయర్ చెప్పాడు. దీంతో ఒక్కసారిగా బాధితుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. రుణం తీసుకున్న వ్యక్తి పరారీలో ఉండటంతో బాధితులు రిజిస్ట్రేషన్ ఆఫీసు, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. దుబాయి రఫితో డాక్యుమెంట్ రైటర్ విజయ్‌కుమార్ కుమ్మక్కు కావడంతోనే ఇలా జరిగిందని బాధితులు రఫీ, శ్రీనివాసులు, ఫాతిమా తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారు మంగళవారం డాక్యుమెంట్ రైటర్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలి

బేతంచెర్ల: తాము సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని ముసలాయిచెరువు గ్రామానికి చెందిన రైతులు మునిస్వామి, రంగస్వామి, దేవరాజు, పుల్లయ్య, రామూర్తి, తిరుపాలు తదితరులు మంగళవారం తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డిని కలిసి విన్నవించారు. సుమారు 70–80 సంవత్సరాలుగా మా పెద్దల కాలం నుంచి సర్వే నంబర్ 699–710 వరకు భూములను సాగు చేసుకుంటున్నామన్నారు. స్పందించిన తహసీల్దార్ సర్వే చేయించి రైతుల భూ హక్కులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళ ఆత్మహత్య

బేతంచెర్ల: పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన మహేశ్వరి (34) సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. ఏఎస్‌ఐ లింగమయ్య వివరాల మేరకు శ్రీనగర్ కాలనీలో దంపతులు మధు శేఖర్, మహేశ్వరి నివాసం ఉంటున్నారు. భర్త ఉపాధి నిమిత్తం వారం క్రితం పిక్చర్ కటింగ్‌కు వెళ్లాడు. ఉదయం మహేశ్వరి కుమారుడు, కుమార్తె స్కూలుకు వెళ్లారు. మధ్యాహ్నం పిల్లలు ఇంటికి వచ్చి చూడగా తల్లి మహేశ్వరి ఉరివేసుకుంది. ఇంటి ప్రక్కల వారికి తెలపడంతో వచ్చి చూడగా అప్పటికే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

సంజామల: మండల కేంద్రం సంజామల రైల్వే స్టేషన్ పరిధిలో రైలు కిందపడి వ్యక్తి మృతి చెందాడు. రైల్వే ఎస్‌ఐ అబ్దుల్ జలీల్ తెలిపిన వివరాల మేరకు..బనగానపల్లె మండలం మీరాపురం గ్రామానికి చెందిన వి.చక్రవర్తి(26) మద్యం సేవించి తల్లి వెంకట లక్ష్మితో పెళ్లి చేయాలని రోజు గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం తల్లితో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన చక్రవర్తి సంజామల రైల్వే స్టేషన్ పట్టాల మీదా శవమై తేలాడు. మృతిని తల్లి వెంకట లక్ష్మి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రైవేట్ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి ఆర్‌ఐఓ



రికార్డులను పరిశీలిస్తున్న, గురువయ్యశెట్టి

డోన్ రూరల్ : పట్టణంలోని సాయిశ్రీ జూనియర్ కళాశాల, సిద్దార్థ జూనియర్ కళాశాలను మంగళవారం ఉమ్మడి జిల్లా ఆర్‌ఐఓ గురువయ్యశెట్టి తనిఖీ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకుల ఫిర్యాదు మేరకు తనిఖీ చేస్తున్నామని ఆర్‌ఐఓ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని సాయిశ్రీ , సిదార్థ జూనియర్ కళాశాలలకు నోటీసులు జారిచేయడం జరిగిందని వివరించారు. పద్ధతి మార్చుకోకుంటే విద్యా సంస్థలు బంద్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్యప్రతాప్, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శిఖర్‌రెడ్డిలు ఉన్నారు.

టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బీసీ కాలనీ వాసులు

బనగానపల్లె రూరల్ : పట్టణంలోని బీసీ కాలనీలో ఉమర్‌మజీద్ ఏరియాలో నివాసం ఉండే తెలుగు దేశం పార్టీకి చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. షేక్‌హుస్సేన్, గౌండరఫీ, గౌండమక్బుల్, మౌజన్ హుస్సేన్‌సా, డ్రైవర్ రసూల్, జహంగీర్, అన్సర్, బాబయ్య, అమీన్, ఇస్మాయిల్‌ఖాన్, కార్పెంటర్‌మాబాషా, కరెంట్‌ఖాదర్, వలి, అబ్దుల్లా, షేక్షా, కమల్‌బాషా, మక్బుల్ బాషా, మహమ్మద్‌రఫీ, ముస్తఫా, కూల్‌డ్రింక్ షాప్ మాబాషా, చిరు, అబ్దుల్ రహిమాన్, షాషా, హుస్సేన్‌బాషా, రహమతుల్లా, హుస్సేన్,గౌండ షేక్షావలి, హోటల్ మమమ్మద్‌హుస్సేన్, కార్పెంటర్ అబ్దుల్‌రహీమాన్, నిస్సార్‌అహమ్మద్, ఇంతియాజ్, వంశీ,రవితేజా,సతీష్, షాషా, జమాల్‌బాషా, నియాజ్ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండవా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం సోదరులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి ఆదుకున్నారని, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రిబాటలోనే ప్రయణిస్తూ ముస్లిం సోదరుల సంక్షేమానికి మరింత కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని, దీంతో ఓర్వలేని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. పట్టణంలో రూ.22 కోట్లతో వంద పడకల ఏరియా ఆసుపత్రి, రూ.8 కోట్లతో ఫోర్‌లైన్స్ నిర్మాణ పనులతో పాటు ముస్లిం సోదరుల శ్మశాన వాటికల అభివృద్ధి పనులు త్వరలో పూర్తవుతాయన్నారు. పట్టణంలో మూడువేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి తాను చర్యలు చేపటితే మాజీ ఎమ్మెల్యే బీసీ కోర్టును ఆశ్రయించి నిలిపి వేశారని, కొలిమిగుండ్ల మండలంలో ఎనిమిదివేల మంది అర్హులైన పేదలకు భూ పంపిణీకి తాను సర్వం సిద్ధం చేస్తే అక్కడ కూడ మాజీ ఎమ్మెల్యే బీసీ అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు మంచి జరిగితే మాజీ ఎమ్మెల్యే బీసీకి ఏమాత్రం ఇష్టంలేదని, ఆయన మైనార్టీ సోదరులు తన వైపు ఉన్నారని చెప్పుకొనేందుకు ఓ మంచి పని కూడా చేయలేదని ఎమ్మెల్యే కాటసాని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అత్తార్‌జాహెద్, అబ్దుల్‌ఫైజ్, మహబూబ్‌వలి, షేక్ హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్,పాంషా, కార్పెంటర్ షాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలి



మాట్లాడుతున్న పీడీ రామచంద్రారెడ్డి

బనగానపల్లె : ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలని ఎస్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఉపాధి పనులపై రివ్యూ జరిగింది. గ్రామాల్లో ఎంత మందికి జాబ్ కార్డులు ఉన్నాయి, పనులకు ఎంత మంది వస్తున్నారు, వంద పనిదినాలు పూర్తి చేసిన కూలీల సంఖ్య తదితర వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్స్‌తో ఆరా తీశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులరీత్యా ప్రభుత్వం బనగానపల్లెను కరువు మండలంగా ప్రకటించిందన్నారు. కూలీలు ఇతర గ్రామాలకు వలసలు వెళ్లకుండా వారికి సొంత గ్రామాల్లోనే పనులు కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ చర్యలు తీసు కోవాలన్నారు. జాబ్ కార్డు లేని వారికి అడిగిన వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి రూ.272 వేతనం వచ్చేలా చూడాలని, వంద రోజులు పనిదినాలు సద్వినియోగం చేసుకునేల కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వచ్చే ఏడాదికి సంబంధించిన పనులు గుర్తించాలని పీడీ సూచించారు. ఉదయం నుంచి మండలంలోని ఎర్రగుడి, పలుకూరు గ్రామాల్లో పర్యటించారు. ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ హరికృష్ణ, ఈఓ హరికిశోర్, టీఏ చాంద్‌బాషా, షబ్బీర్, శ్వేత ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే డబుల్‌లైన్ పనులను పరిశీలన

డోన్ రూరల్ : మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామం వద్ద జరుగతున్న రైల్వే డబులైన్ పనులను మంగళవారం రైల్వే సీఆర్ఎస్ అధికారి ప్రణ్‌జీవ్‌సాకెనా పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయిచాలని అధికారులకు ఆయన సూచించారు. ఎక్కడ కూడా పనులకు ఆటంకం కలగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే డోన్ రైల్వే స్టేన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించారు. ప్రయాణికుల సమస్యల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట గుంతకల్ డివిజన్ అధికారి అనుష్ అగర్వాల్, రైల్వే ఉద్యోగులు ఉన్నారు.

టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దు





కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీరాములు, హెచ్ కొట్టాలలో సంక్షేమం, అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

డోన్ రూరల్ : ప్రజలను మభ్యపెట్టడానికి గ్రామాలలోకి టీడీపీ నాయకులు వస్తున్నారని, వారు చెప్పే మాయమాటలను నమ్మొద్దని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని గోసానిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమాన్ని ఈఓఆర్‌డీ జయరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుండి దళారి వ్యవస్థ అనేదేలేకుండ పోయిందన్నారు. అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలమ్మ, ఎంపీటీసీ మధనగోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు మాధవస్వామి, మధుసుధన్‌రెడ్డి, రాచంద్రారెడ్డి, చంద్రకుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

బేతంచెర్ల: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఉర్దూ అకాడమీ స్టేట్ డైరక్టర్ ముర్తుజావలి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హెచ్ కొట్టాలలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఈఓ ఆర్డీ వెంకట రంగనాయక్, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ వెంకటలక్షమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. 38 సంక్షేమపథకాల ద్వారా రూ.11.80 కోట్లతో ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన అభివృద్ధికి సంబంధించిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీనాయకులు దస్తగిరి దివాకర్, వెంకటేశ్వర్లు, రవి, రామయ్య, ఎల్లయ్య, సుంకన్న, గురుమూర్తి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి

ప్యాపిలి: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి తీసుకొచ్చారని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం–2 సచివాలయంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సర్పంచ్ దస్తగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా వారి ఖాతాల్లోకి నగదు జమ చేస్తోందన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జలదుర్గం రసూల్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు జమబాల్ సాహెబ్, నేరేడుచెర్ల చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివనాగిరెడ్డి, కొండారెడ్డి, కృష్ణ, బాలమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

'పది' ఉత్తీర్ణత శాతం పెంచాలి

బనగానపల్లె రూరల్ : బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు వార్డెన్లు చర్యలు తీసుకోవాలని డోన్ డివిజన్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసయ్య తెలిపారు. మంగళవారం ఉదయం మండలంలోని ఇల్లూరుకొత్తపేటలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని తనిఖీ రుచి చూశారు. టాయిలెట్స్ తదితర సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పేదల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు.

3న వడ్డెర కార్తీక భోజనాలు

డోన్ టౌన్ : డిసెంబరు 3న వడ్డేరులకు కార్తీక వన భోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు నాగరాజు తెలిపారు. స్థానిక వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశనాట ఆయన మాట్లాడారు. వెంకటాపురం రోడ్డులోని పేరంటాలమ్మ గుడి వద్ద ఉన్న వడ్డెర కమ్యూనిటీ భవనంలో ఆదివారం కార్తీక వన భోజన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వడ్డేర సంఘీయులు కుటుంబ సభ్యులతో హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు. సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు మహారాజ్, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, గోవిందు, ఎల్లస్వామి, నాగరాజు, ఏసు తదితరులు పాల్గొన్నారు.